# ఎస్సీ, ఎస్టీ సంక్షేమం

1. సంక్షేమ వాదం అంటే?

**జ:సామాజిక సమస్యలను విజయవంతంగా ఎదుర్కోవడానికి అనుసరించే విధానం**

2. సంక్షేమ వాదం ఎలా ఆవిర్భవించింది?

**జ:వ్యక్తి శ్రేయోవాద, సామ్యవాద సుగుణాల మధ్యే మార్గంగా ఆవిర్భవించింది.**

3. సంక్షేమ భావనకు మాతృదేశం?

**జ:ఇంగ్లండ్**

4. ఇంగ్లండ్‌లో సంక్షేమ వాద అభివృద్ధికి తోడ్పడిన ప్రభుత్వం?

**జ:1945లో ఏర్పడిన లార్డ్ క్లెమెట్ అట్లీ ప్రభుత్వం**

5. సంక్షేమ భావన పితామహుడిగా ఎవరిని పేర్కొంటారు? **జ: టెట్‌మన్**

6. భారత రాజ్యాంగంలో సంక్షేమ రాజ్య సాధనకు చేర్చిన ప్రత్యేక భాగం?

**జ:నాలుగో భాగం**

7. సంక్షేమ రాజ్య సాధనకు అత్యంత ప్రాముఖ్యమిచ్చిన ప్రణాళిక?

**జ:ఐదో ప్రణాళిక**

8. కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డును ఎప్పుడు స్థాపించారు? **జ: 1953**

9. కేంద్రంలో సాంఘిక సంక్షేమ శాఖను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

**జ:1964**

10. సాంఘిక సంక్షేమ శాఖను ఎప్పుడు పునర్వ్యవస్థీకరించారు?

**జ:1985 (సంక్షేమ, సాధికారిత శాఖగా)**

11. భారతదేశం ఒక సంక్షేమ రాజ్యమని ప్రకటించే అధికరణం?

**జ:అధికరణం 38**

12. భారత రాజ్యాంగంలో సంక్షేమ రాజ్య సాధనకు చేర్చిన ప్రత్యేక అంశాలు?

**జ:ఆదేశిక సూత్రాలు**

13. షెడ్యూల్డ్ కులాలు అనే పదాన్ని మొదట ఎక్కడ ఉపయోగించారు?

**జ:మైసూర్ సంస్థానంలో**

14. షెడ్యూల్డ్ కులాల వారికి ప్రత్యేక నియోజక వర్గాలను కేటాయిస్తూ 1932లో కమ్యూనల్ అవార్డును ప్రకటించిన వారు?

**జ:బ్రిటీష్ ప్రధాని రామ్‌సే మెక్ డోనాల్డ్**

15. ఇటీవల పార్లమెంట్ చేసిన చట్ట ప్రకారం దేశంలో షెడ్యూల్డ్ కులాల సంఖ్య?

**జ:1206**

16. మన రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల సంఖ్య ఎంత? **జ: సుమారు 60**

17. షెడ్యూల్డ్ కులాల జనాభా అధికంగా ఉన్న రాష్ట్రం?

**జ:ఉత్తర ప్రదేశ్ (శాతం పరంగా పంజాబ్)**

18. మన రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల జనాభా అధికంగా ఉన్న జిల్లా?

**జ:నెల్లూరు (తక్కువగా హైదరాబాద్)**

19. షెడ్యూల్ కులాల మొత్తం జనాభాలో గ్రామీణ ప్రాంతంలో ఎంత శాతం మంది నివసిస్తున్నారు?

**జ: 88.06 శాతం**

20. షెడ్యూల్డ్ కులాలు అధికంగా ఉన్న రాష్ట్రం?

**జ:కర్ణాటక -142** (తక్కువగా దాద్రానగర్ హవేలీ-4)

21. ఉపాధి కల్పన, ప్రభుత్వ పథకాల్లో ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక మినహాయింపులు ఇవ్వాలని పేర్కొనే అధికరణం?

**జ:అధికరణం-15(4)**

22. ఎస్సీ, ఎస్టీలకు పదోన్నతిలో రిజర్వేషన్ కల్పించాలని పేర్కొనే అధికరణం?

**జ:16(4)(a)**

23. ఏ అధికరణం ప్రకారం అంటరానితనాన్ని నిషేధించారు? **జ: అధికరణం-17**

24. అంటరానితనం నిషేధ చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు? **జ: 1955లో**

25. అంటరానితనం నిషేధ చట్టాన్ని పౌర హక్కుల చట్టంగా ఎప్పుడు మార్చారు?

**జ:1976**

26. అధికరణం 19(E) ప్రకారం స్థిర నివాసాన్ని ఏర్పర్చుకునే విషయంలో ఏ ప్రాంతాలకు మినహాయింపు ఇచ్చారు?

**జ:షెడ్యూల్డ్ ప్రాంతాలకు**

27. వెట్టి చాకిరి, పడుపు వృత్తిని ఏ అధికరణం ప్రకారం నిషేధించారు?

**జ:అధికరణం-23**

28. షెడ్యూల్డ్ కులాల వారిని దేవాలయాల్లోకి రాకుండా అడ్డు పడరాదని పేర్కొనే అధికరణం?

**జ:అధికరణం-26(b)**

29. ఏ అధికరణం ప్రకారం షెడ్యూల్డ్ తెగల ప్రత్యేక సంస్కృతిని పరిరక్షించుకోవచ్చు?

**జ:అధికరణం-29**

30. సంక్షేమ రాజ్య స్థాపన కోసం అందరికీ ఆర్థిక, సాంఘిక, రాజకీయ న్యాయాన్ని, కల్పించాలని

పేర్కొనే అధికరణం?

**జ: అధికణం– 38**

31. సామాజికంగా వెనుకబడిన వారి సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని పేర్కొనే అధికరణం?

**జ:అధికరణం –46**

32. షెడ్యూల్డ్ తెగల జనాభా అధికంగా ఉన్న రాష్ట్రాల్లో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని తెలిపే అధికరణం?

**జ:అధికరణం– 164 (1)**

33. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా బీహార్ మంత్రి వర్గం నుంచి ఎస్టీ మంత్రిత్వ శాఖను తొలగించారు?

**జ:94వ సవరణ 2006లో (ప్రస్తుతం మధ్యప్రదేశ్, ఒడిషా, ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్ రాష్ట్రాలల్లో ఈ శాఖ ఉంది)**

34. ఎస్సీ, ఎస్టీలకు పంచాయితీల్లో ఏ అధికరణం ప్రకారం ప్రత్యేక సీట్లు కేటాయించారు?

**జ:అధికరణం 243(D)**

35. ఏ అధికరణం ప్రకారం మున్సిపాలిటీల్లో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించారు?

**జ:అధికరణం– 243(T)**

36. షెడ్యూల్డ్ ప్రాంతాలకు సంబంధించి కేంద్రం రాష్ట్రాలకు ప్రత్యేక గ్రాంట్లు ఇవ్వొచ్చని తెలిపే అధికరణం?

**జ:అధికరణం– 275(I)**

37. ఏ అధికరణం ప్రకారం లోక్‌సభలో ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక నియోజక వర్గాలు కేటాయించారు?

**జ:అధికరణం–330**

38. అధికరణం 330 ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక నియోజక వర్గాల్లో కేటాయించిన సీట్లు? **జ: ఎస్సీ– 84, ఎస్టీ–46**

39. రాష్ట్ర విధాన సభలో ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక సీట్ల కేటాయింపు గురించి తెలిపే అధికరణం?

**జ:అధికరణం– 332**

40. మన రాష్ట్ర విధానసభలో ఎస్సీ, ఎస్టీలకు ఎన్ని సీట్లు కేటాయించారు?

**జ:ఎస్సీ–48, ఎస్టీ–19**

41. శాసనసభల్లో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు పొడిగింపు గురించి తెలిపే అధికరణం?

**జ:అధికరణం– 334**

42. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు తగిన ప్రాతినిధ్యం లేనప్పుడు ప్రత్యేక మినహాయింపుల ద్వారా భర్తీ చేసుకోవాలని పేర్కొనే అధికరణం?

**జ:అధికరణం–335**

43. షెడ్యూల్ ప్రాంతాల ప్రత్యేక పరిపాలన గురించి తెలిపే షెడ్యూల్?

**జ:ఐదో షెడ్యూల్**

44. షెడ్యూల్డ్ తెగల సంక్షేమానికి ప్రత్యేక పథకాలను ప్రవేశ పెట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఏ అధికరణం ప్రకారం ఆజ్ఞాపించవచ్చు? **జ: 339(2)**

45. మన రాష్ట్రంలో షెడ్యూల్డ్ తెగల సంఖ్య?

**జ:33**

46. అధికరణం 341 ప్రకారం ఏదైనా కులాన్ని షెడ్యూల్ కులంగా గుర్తించడం లేదా తొలగించే అధికారం ఉన్న వారు?

**జ:రాష్ట్రపతి**

47. ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని తెలిపే అధికరణం?

**జ:అధికరణం–338**

48. ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

**జ:1990లో 65వ సవరణ ద్వారా**

49. అధికరణం 338(a) ప్రకారం ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను వేరుచేసి ఏ సవరణ ద్వారా ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేశారు?

**జ:2003లో 89వ సవరణ ద్వారా**

50. ఎస్సీ, ఎస్టీ కమిషన్‌లో చైర్మన్, డిప్యూటీ చైర్మన్‌తో పాటు ఎంత మంది సభ్యులు ఉంటారు? **జ: ముగ్గురు**

51. మహిళా సభ్యురాలు తప్పనిసరిగా ఉండాల్సిన కమిషన్?

**జ: ఎస్టీ కమిషన్**

52. ఎస్సీ, ఎస్టీ కమిషన్ల చైర్మన్, సభ్యుల పదవీకాలం ఎంత? **జ: మూడేళ్లు**

53. ఎస్సీ, ఎస్టీ కమిషన్ల చైర్మన్, సభ్యులను నియమించే, తొలగించే అధికారం ఉన్నవారు? **జ: రాష్ట్రపతి**

54. ఎస్సీ, ఎస్టీ కమిషన్లు నివేదికలను ఎవరికి సమర్పిస్తారు? **జ: రాష్ట్రపతి**

55. ఎస్సీ, ఎస్టీ కమిషన్ల చైర్మన్లుగా పనిచేసినవారు?

**జ:1. S.H. రామ్‌ధన్** (1992– 1995)

**2. M. హనుమంతప్ప** (1995– 1998)

**3. దిలీప్‌సింగ్ భూరియా** (1998– 2002)

**4. విజయ్‌శంకర్ శాస్త్రి** (2002– 2004)

56. మొదటి ఎస్టీ కమిషన్ చైర్మన్?

**జ:కున్వర్ సింగ్**

57. ప్రస్తుత ఎస్సీ కమిషన్ చైర్మన్?

**జ: పీఎల్ పూనియా**

58. ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు ఏ రకమైన అధికారాలు ఉంటాయి?

**జ:సివిల్ న్యాయ స్థానాలకు ఉండే అధికారాలు**

59. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పార్లమెంటరీ కమిటీలో సభ్యుల సంఖ్య?

**జ:30 (వీరిలో లోక్‌సభ– 20, రాజ్యసభ–10)**

60. ఏ రాష్ట్రాల్లోని గిరిజనులకు ప్రత్యేక పాలన ఏర్పాట్ల గురించి ఆరో షెడ్యూల్ తెలుపుతోంది?

**జ:అసోం, మేఘాలయ, త్రిపుర, మిజోరాం**

61. చక్మా ఆదివాసులు ఏ రాష్ట్రానికి చెందిన వారు?

**జ:త్రిపుర**

62. ఎస్సీ, ఎస్టీ క్రిమిలేయర్ గురించి సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?

**జ:అశోక్ కుమార్ ఠాకూర్ vs బీహార్**

63. ప్రైవేట్ రంగాల్లో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు ప్రకటించిన ప్రభుత్వం?

**జ:యూపీఏ**

64. ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

**జ:30 జనవరి 1990**

# 2008 గ్రూప్-2లో అడిగిన ప్రశ్నలు

**1. జాతీయ షెడ్యూల్డ్ కులాల, తెగల మొదటి అధ్యక్షుడు ఎవరు?**

1) హనుమంతప్ప
2) దిలీప్ సింగ్ భూరియా
3) బిజయ్ శంకర్ రావు
4) రామ్‌ధన్

**జ:4**

**2. ఎస్సీ,ఎస్టీలకు జాతీయ కమిషన్‌ను భారత రాష్ట్రపతి నియమించాలని రాజ్యాం గంలో ఏ అధికరణ తెలుపుతుంది?**

1) 350 2) 338 3) 366 4) 356

**జ:2**

**3. లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు 2010 వరకు పొడిగించిన రాజ్యాంగ సవరణ?**

1) 73 2) 74 3) 79 4) 77

**జ:3**